


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబర్ 4, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## 'ప్రత్యేక' విచారణ ఎందుకు?

### కవిత విషయంలో సీబీఐ అధికారుల ఆంతర్యం ఏంటి?: రేవంత్

తార్నాక/హైదరాబాద్, డిసెంబరు 3: ఢిల్లీ లిక్కర్ కేసులో పలువురిని ఢిల్లీకి పిలిపించిన విచారణ చేపట్టిన సీబీఐ అధికారులు.. ఎమ్మెల్సీ కవిత విషయంలో మాత్రం ఎక్కడికి రమ్మంటే అక్కడికి వచ్చి విచారణ చేస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కవితకు మాత్రమే ఈ ప్రత్యేక విచారణ ఎందుకని నిలదీశారు. టీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని, వీటిని తెలంగాణ సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా శనివారం ఓయూలోని ఐసీఎసఎసఆర్ సెమినార్ హాల్‌లో తెలంగాణ యువజన సమితి, విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ యూత్ డిమాండ్స్ డే సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రేవంత్‌రెడ్డితో పాటు, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం హాజరై.. శ్రీకాంతాచారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి విద్యార్థులు తుది దశ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, అమరుల ప్రాణ త్యాగాలతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్‌కు మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని, కనీసం వారికి గుర్తింపు కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల చరిత్రను మరుగునపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, అటువంటి కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. 60

- మిగతా 2వ పేజీలో



## సీబీఐని ఎదుర్కోవడం ఎలా?

### ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఎమ్మెల్సీ కవిత భేటీ

సీబీఐ నోటీసులపై తండ్రితో సుదీర్ఘ మంతనాలు.. ఉదయం 10.45 నుంచి రాత్రి 9 వరకు అక్కడే

న్యాయనిపుణులను ప్రగతిభవన్‌కు పిలిపించి చర్చ.. సీబీఐ అధికారి అలోక్‌కుమార్ షాహీకి లేఖ

ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి కేంద్ర హోంశాఖ.. చేసిన ఫిర్యాదు, ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని విజ్ఞప్తి

సీఎం, న్యాయ నిపుణుల సూచనల మేరకే ఈ లేఖ.. ఆ కాపీలు వస్తేనే.. 6న విచారణకు కవిత హాజరు?

కవితకు మద్దతుగా నగరంలో ఫ్లెక్సీలు.. కవితకు 'ప్రత్యేక' విచారణ ఎందుకు?

సీబీఐ ఉన్నతాధికారుల ఆంతర్యం ఏంటి?.. టీఆర్ఎస్, బీజేపీది కుమ్మక్కు రాజకీయం

రాష్ట్రంలో కుటుంబ, రాచరికపు పాలన.. సొంత రాష్ట్రంలో అమరులకు గుర్తింపేది?: రేవంత్

హైదరాబాద్, డిసెంబరు 3: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీబీఐ నుంచి నోటీసులు అందుకున్న టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఈ విచారణను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై తన తండ్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చలు జరిపారు. శనివారం ఉదయం 10.45 గంటలకు ప్రగతిభవన్‌కు వెళ్లిన కవిత.. రాత్రి 9 గంటల వరకు సీఎంతో సుదీర్ఘంగా చర్చించారు. న్యాయనిపుణులను కూడా అక్కడికి పిలిపించి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే సీబీఐకి కవిత లేఖ రాశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర హోంశాఖ చేసిన ఫిర్యాదు కాపీని, దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందజేయాలంటూ సీబీఐ అధికారి అలోక్‌కుమార్ షాహిని లేఖలో కోరారు. ఈ నెల 6న హైదరాబాద్‌లోని తన నివాసంలో విచారణకు హాజరవుతానని చెప్పిన కవిత తాజాగా సీబీఐకి లేఖ రాయడం ప్రాధాన్యం సంతరించుకుంది. లేఖ ఎపిసోడ్‌తో ఈ అంశం ఏ మలుపు తిరుగుతుందోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చిందన్న విషయం తెలుసుకున్న టీఆర్ఎస్, జాగృతి కార్యకర్తలు శనివారం ఉదయమే పెద్దసంఖ్యలో ఆమె నివాసానికి తరలివచ్చి సంఘీభావం ప్రకటించారు. ఇంటి నుంచి బయటకు వచ్చిన సమయంలో

- మిగతా 2వ పేజీలో

### కవిత నివాసం వద్ద హంగామా

బంజారాహిల్స్: ఎమ్మెల్సీ కవిత నివాసం శనివారం ఉదయం టీఆర్ఎస్ కార్యకర్తలు హంగామా సష్టించారు. కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చిందన్న విజయం తెలిసి నిజామాబాద్, ఆర్మూర్, కామారెడ్డితోపాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆమె నివాసానికి తరలివచ్చారు. కవిత ఇంటినుంచి బయటికి వచ్చిన సందర్భంగా ఆమెకు మద్దతుగా వారు నినాదాలు చేశారు. ఆమెను కలిసేందుకు వారు పోటీ పడటంతో ఓ దశలో తొక్కిసలాట జరిగినంత పని అయింది. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దారు. ఎమ్మెల్సీ కవితకు మద్దతుగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు వెలిశాయి. టీఆర్ఎస్ యువజన నాయకుడు అలిశెట్టి అరవింద్ జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే తమ అభిమాన నాయకురాలు వేధింపులకు గురవుతున్నారని, వాటన్నింటినీ ఆమె ఛేదిస్తారని ఫ్లెక్సీల్లో పేర్కొన్నారు.





### ఎంపీపీ నరాల నిర్మలనీ సన్మానించిన తాజ్పూర్ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష

యాదాద్రి వార్త మిర్రర్. : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో డిఆర్ అంబేద్కర్ విగ్రహిష్కరణ. వెబ్ సెట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల ని ఘనంగా సన్మానించిన తాజ్పూర్ గ్రామ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష వార్డు సభ్యులు బాలమణి పాల్గొన్నారు

## హెచ్‌సీయూలో కీచక గురువు



### థాయ్‌లాండ్ విద్యార్థినిపై ప్రొఫెసర్ అత్యాచార యత్నం

హిందీ బుక్స్ ఇస్తానని ఇంటికి పిలిచి కూల్‌డ్రింక్‌లో మద్యం

లైంగిక దాడికి ప్రయత్నించగా ప్రతిఘటించిన యువతి


తమ దేశ ప్రొఫెసర్‌కు సమాచారమివ్వడంతో వెలుగులోకి

ఘటనపై భగ్గుమన్న విద్యార్థి సంఘాలు, వర్సిటీలో ఉద్రిక్తత

అధ్యాపకుడిపై సస్పెన్షన్ వేటు.. అత్యాచార యత్నం కేసు

అరెస్టు చేసిన పోలీసులు.. ఆయనపై ఇప్పటికే 3 కేసులు

రాయదుర్గం/హైదరాబాద్ సిటీ, డిసెంబరు 3: ప్రతిష్ఠాత్మక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకుడు.. ఓ విదేశీ యువతిపై అత్యాచార యత్నం చేశాడు. హిందీ నేర్చుకోవడానికి వచ్చిన థాయ్‌లాండ్ విద్యార్థినిపై అఘాయిత్యానికి ఒడి గట్టబోయాడు. ఈ ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. విష యం తెలిసి.. ప్రొఫెసర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలం టూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్దఎత్తున ఆందోళనకు దిగడం.. పోలీసుల మోహరింపుతో శనివారం హెచ్‌సీయూలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి, ఏసీపీ రఘునందన్ తెలిపిన వివరాల ప్రకారం.. హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ హిందీ విభాగంలో బిహార్‌కు చెందిన రవిరంజన్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అదే విభాగంలో థాయిలాండ్‌కు చెందిన యువతి ఎంఏ (హిందీ) రెండో సంవత్సరం చదువుతోంది. పుస్తకాలు ఇస్తానని, తరగతులు చెప్తానని నమ్మించి ఆమెను రవిరంజన్ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు డోయన్స్ కాలనీలోని తన ఇంటికి తీసుకెళ్లాడు. మర్యాదలు చేస్తున్నట్లు నటిస్తూ.. కూల్‌డ్రింక్‌లో మద్యం కలిపి ఇచ్చాడు. యువతిమత్తులోకి జారుకుందని భావించి అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగికదాడికి యత్నించాడు. యువతి తేరుకుని ప్రతిఘటించగా రవిరంజన్ గట్టిగా కొట్టి లోబరుచుకునేయత్నం చేశాడు.



#### ప్రతిఘటించి.. థాయ్‌లాండ్ ప్రొఫెసర్‌కు ఫోన్

రవిరంజన్ నుంచి తప్పించుకున్న యువతి థాయ్‌లాండ్‌లో ఉన్న తన ప్రొఫెసర్‌కు సమాచారం ఇచ్చింది. ఆయన హెచ్‌సీయూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రవిరంజన్‌ను ఫోన్‌లో తీవ్రంగా

- మిగతా 2వ పేజీలో

### హైకోర్టులో జగ్గు స్వామి పిటిషన్

## సిట్ నోటీసును కొట్టేయండి



హైదరాబాద్, డిసెంబరు 3: మొయినాబాద్ ఫాంహౌస్ లో ఎమ్మెల్యేల కొనుగోలు కుట్ర కేసుకు సంబంధించి ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) తనకు ఇచ్చిన నోటీసును కొట్టివేయాలని కోరుతూ కేరళలోని కోచికి చెందిన డాక్టర్ జగ్గు కొట్టిలిల్ అలియాస్ జగ్గుస్వామి శనివారం తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. "నవంబరు 8న నాకు సీఆర్పీసీ 41ఏ కింద నోటీసు ఇచ్చారు. అంతేకాదు.. ఎలాంటి తేదీని పేర్కొనకుండా నాపై లుక్‌ఔట్ నోటీసు జారీ చేశారు. బీజేపీ–టీఆర్ఎస్ మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటంలో భాగంగా ఈ కేసు నమోదైంది. వివిధ

- మిగతా 2వ పేజీలో



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లోని మహేశ్వరం మండలం గొల్లూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల సురేఖ బాలరాజు కుమారుడు మన్విక్ మొదటి జన్మదిన వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గంలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిదేప భాస్కర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్ మహేశ్వరం మండలం ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ నందిగామ నారసింహ మహేశ్వరం మండలం ST సెల్ ప్రెసిడెంట్ & ఉప్పుగుడ గ్రామ ఉప సర్పంచ్ రాజు నాయక్,శివ, టైగర్ నసింహ, రాశేకర్ గౌడ్, ప్రసాద్,కల్యాణ్ యాదవ్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సయ్యాద్ అఫ్జల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూలో కీచక గురువు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. గత్యంతరం లేని పరిస్థితిలో అతడు విద్యార్థినిని శుక్రవారం రాత్రి 9 గంటలకు యూనివర్సిటీ వద్ద దింపేసి వెళ్లిపోయాడు. కాగా, రవిరంజన్ అరాచకాన్ని థాయ్‌లాండ్ యువతి తోటి విద్యార్థులకు చెప్పింది. వారు వైస్ చాన్స్‌లర్‌కు మెయిల్ ద్వారా విషయం చేరవేశారు. యూనివర్సిటీ ఉన్నతా?ధికారులు శనివారం తెల్లవారుజామున గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రవిరంజన్‌ను అరెస్టు చేసి విచారిస్తున్నట్లు డీసీపీ, ఏసీపీ తెలిపారు.

### వర్సిటీ గేటు వద్ద విద్యార్థుల బైఠాయింపు

విదేశీ విద్యార్థినిపై ప్రొఫెసర్ అత్యాచారయత్నం సంగతి శనివారం యూనివర్సిటీ అంతటికీ తెలిసిపోయింది. విద్యార్థి సంఘాల వారితో కలిసి వారు వర్సిటీ గేటు వద్ద ఆందోళనకు దిగారు. పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉందని భావించిన సైబరాబాద్ పోలీసులు బలగాలను మోహరించారు. విద్యార్థుల డిమాండ్ మేరకు రవిరంజన్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు వర్సిటీ వీసీ ప్రకటించారు. నిందితుడిని అరెస్టు చేశామని, సెక్షన్ 354, 354ఏ ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో విద్యార్థులు అందోళన విరమించారు. కాగా, బాధిత విద్యార్థినికి థాయ్ తప్ప ఇతర భాష రాకపోవడంతో తనపై జరిగిన అఘాయిత్యాన్ని పోలీసులకు చెప్పేందుకు ఇబ్బంది ఎదురైంది. థాయ్ భాష తెలిసిన ట్రాన్స్‌లేటర్‌ను రప్పించి యువతి వాంగ్మూలం తీసుకున్నారు. విచారణలో ఆమె తెలిపిన వివరాల ప్రకారం అవసరమైతే కేసులో మరిన్ని సెక్షన్లు చేర్చి దర్యాప్తు చేస్తామని మాదాపూర్ ఏసీపీ రఘునందన్ తెలిపారు. మరోవైపు రవిరంజన్ గతంలోనూ ముగ్గురు యువతులను ఇంటికి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం. అతడిపై మూడు కేసులు ఉన్నట్లు సమాచారం. పోలీసులు వాటిని బయటకుతీస్తున్నారు.

## 'ప్రత్యేక' విచారణ ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)



ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, స్వయం పాలన కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కుటుంబపాలన కొనసాగుతోందని దుయ్యబట్టారు. రాచరికం తరహాలో అణిచివేత ధోరణి అవలంబించడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణలో డిసెంబరు 9వ తేదీకి ప్రత్యేక స్థానం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది ఆ రోజేనని గుర్తు చేశారు. మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున బీమా చెక్కులు అందజేయనున్నట్లు తెలిపారు. గాంధీ ఐడియాలజీ కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

### కేసీఆర్‌తోనే కొట్లాడుతున్నా.. మల్లారెడ్డి ఎంత?

జవహర్‌నగర్: టీఆర్ఎసకు కాలం చెల్లిందని, మేడ్చల్ జిల్లా నుంచే పతనం ప్రారంభం కావాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెసపార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కాంగ్రెసలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ప్రజల కోసం సీఎం కేసీఆర్‌తోనే తాను రోజూ కొట్లాడుతున్నానని.. ఆఫ్టాల్ మల్లారెడ్డి ఎంత అని ఎద్దేవా చేశారు. కాగా, సీఎం కుమార్తె కవితకు ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయమా? అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐ, ఈడీ విచారణ తీరు సరిగ్గా లేదని అసహనం వ్యక్తం చేశారు. జగిత్యాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

# లార్డ్స్ హైస్కూల్ ఘనంగా పేరెంట్స్ రీక్రియేషన్ డే వేడుకలు









బాలాపూర్, వార్త మిర్రర్ : జిల్లెలగూడలోని లార్డ్స్ హైస్కూల్ పేరెంట్స్ రిక్రియేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ సిద్దాల బీరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు పేరెంట్ రిక్రియేషన్ డే జరుపుకోవడానికి ముఖ్య ఉద్దేశాన్ని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ రోజుల్లో అనేక సమస్యల ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు పేరెంట్స్ రిక్రియేషన్ డే తో కాస్త ఉపశమనం లభిస్తుందని అన్నారు. ఎన్నో వత్తిళ్లతో ఉన్నటువంటి తల్లిదండ్రులు ఈరోజు లార్డ్ స్కూల్ జిల్లెలగూడ క్యాంపస్ లో అనేక రకాల ఆటపాటలు ఆడినందువల్ల వారికి శారీరకంగా మానసికంగా ఒత్తిళ్లను దూరం చేసుకునే అవకాశాన్ని దొరికిందని తెలిపారు. లార్డ్స్ స్కూల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా అదే రకమైనటువంటి ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. అనేక రకాల గేమ్స్ తో ఈ ఒక్క రోజైనా తల్లిదండ్రుల యొక్క మానసిక ఒత్తిళ్ళను దూరం చేసిన లార్డ్స్ యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్ధాల శ్రీలత ప్రిన్సిపల్ సతీష్ కుమార్ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ త్యాగం ఒకరిది... పదవులు అనుభవించేది మరొకరు

### టి పి సి సి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసింది ఒక రైతే, పదవులు అనుభవిస్తున్నది మరొకరిని టి పి సి సి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల కుటుంబం చేసిన త్యాగాలు ఏమిటని ప్రశ్నించారు. యువకులను రెచ్చగొట్టింది... ఆత్మహత్యలకు పురి గొలిపింది మంత్రి హరీష్ రావు కాదా అంటూ నిలదీశారు. ఒంటిపై కిరోసిన్ చల్లుకొని అగ్గిపెట్టె దొరకలేదంటూ డ్రామా ఆడిన హరీష్ వల్లే ఎంతోమంది యువకులు ఆత్మబలిదానాలను చేశారని జక్కడి ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయాలని చూసినవారే, ఈరోజు టిఆర్ఎస్ మంత్రివర్గంలో పదవులను అనుభవిస్తున్నారని అన్నారు. తెలంగాణ యువత ఆకాంక్షల మేరకు తల్లి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు చొరవ తీసుకున్నారని తెలిపారు. రెండు రాష్ట్రాలలోనూ పార్టీ దెబ్బతింటుందని తెలిసినప్పటికీ, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడమే ముఖ్యమని సోనియా గాంధీ భావించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన శ్రీకాంతాచారి కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు.

# సీబీఐని ఎదుర్కోవడం ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

కవిత కార్యకర్తలతో మాట్లాడి, ఆ వెంటనే ప్రగతి భవన్‌కు వెళ్లారు. కాగా, కవిత ప్రగతి భవన్‌కు వచ్చిన సందర్భంగా పలువురు న్యాయనిపుణులు, న్యాయవాదులను అక్కడికి పిలిపించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, కవిత, న్యాయనిపుణులు పలు రకాలుగా చర్చలు జరిపారు. సీబీఐ విచారణపై ఎలా ముందుకు వెళ్లాలన్న కోణంలో ఈ చర్చ జరిగింది. సీబీఐ అధికారులు అడిగే ప్రశ్నలు ఎలా ఉంటాయి? లిక్కర్ కుంభకోణం కేసులో కవిత పాత్ర గురించి ఎలా ఆరా తీస్తారు? వాటికి ఎలాంటి సమాధానాలు ఇవ్వాలి? అన్న అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా న్యాయనిపుణులు కవితకు పలు సూచనలు చేసినట్లు తెలిసింది. సీబీఐ ముందు హాజరు కావడం పెద్ద ఇబ్బందేమీ కాదని, కానీ.. ఎఫ్ఐఆర్ కాపీలో ఏం ఉందో తెలుసుకోకుండా హాజరుకావడం కరెక్ట్ కాదని న్యాయనిపుణులు చెప్పినట్లు సమాచారం. అందుకే ముందుగా సీబీఐని హెూంశాఖ ఫిర్యాదు కాపీ, ఎఫ్ఐఆర్ కాపీని అడగాలంటూ సూచించారని తెలిసింది. ఈ రెండు కాపీలను కూలంకషంగా పరిశీలించిన తర్వాత.. కేసు నుంచి ఎలా బయట పడవచ్చో ఆలోచించవచ్చని అన్నట్లు సమాచారం. లేదంటే అనవసర చిక్కుల్లో ఇరుక్కునే అవకాశాలుంటాయని, సీబీఐ కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి వేస్తుందని చెప్పినట్లు, అందుకే చాలా జాగ్రత్తగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పినట్లు తెలిసింది.



### కాపీలు అందిన తర్వాతే ముందుకు?

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వ్యక్తం చేసిన అనుమానాలు ఏమున్నాయో కూడా ఎఫ్ఐఆర్ ద్వారా తెలిసే అవకాశాలున్నాయని న్యాయనిపుణులు కవితతో చెప్పినట్లు సమాచారం. ఆ రెండు కాపీలు అందిన తర్వాతే తదుపరి అడుగు వేద్దామని సూచించినట్లు తెలిసింది. అందుకే కవిత వెంటనే స్పందించి సీబీఐకి లేఖ రాశారు. ఈలోపు సీబీఐ నుంచి ఎఫ్ఐఆర్, ఫిర్యాదు కాపీలు వస్తే.. వాటిలోని సారాంశానికి అనుగుణంగా సీబీఐ ముందు కవిత సమాధానాలిచ్చేలా న్యాయనిపుణులు సూచనలు చేస్తారని అంటున్నారు. ఎఫ్ఐఆర్ కాపీ, హెూంశాఖ ఫిర్యాదు కాపీ ఇవ్వకుంటే... కవిత ఈ నెల 6న సీబీఐ ముందు హాజరవుతారా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# వారంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు





నిజామాబాద్, డిసెంబర్ 3: వారం రోజుల్లో రాష్ట్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీకి చర్యలు చేపట్టినట్టు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అత్యధికంగా ఎనీమియా ప్ర భావం ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూ డెం, జయశంకర్ భూపాలపల్లి, జోగుళాంబ గద్వాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లా ల్లో న్యూట్రిషన్ కిట్లను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. మొత్తం 1.24 లక్షల మంది వీటికోసం నమోదైనట్టు చెప్పారు. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్‌ను పోషకాహారం ద్వారా అందించి రక్తహీనత తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం దీని లక్ష్యమని తెలిపారు. శనివారం కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో హరీశ్‌రావు పర్యటించారు. పిట్లంలో రూ.10.70 కోట్లతో 30 పడకల దవాఖాన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, బిచ్కుందలో డయాలసిస్ సెంటర్‌ను, కొత్తగా ఏర్పాటైన డోంగ్లి మండలాన్ని ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బిడ్డ కడుపులో పడ్డప్పుడు న్యూట్రిషన్ కిట్, ప్రసవం అయిన తర్వాత కేసీఆర్ కిట్ అందేలా చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. స్వరాష్ట్రంలో డయాలసిస్ కేంద్రాల సంఖ్యను 3 నుంచి 83కు పెంచామని చెప్పారు. ఆ సంఖ్యను 102 కు పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ ద్వారా సింగిల్ యూజ్డ్ ఫిల్టర్‌ను ఉపయోగించి డయాలసిస్ చేస్తున్నామని చెప్పారు. ఏటా 150 వరకు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసి మందులను ఉచితంగా జీవితకాలం అందిస్తున్నామని.. ఇందుకోసం ఏటా రూ.100 కోట్ల చొప్పున ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. డయాలసిస్ సెషన్స్ వారం రోజుల్లోనే 50 లక్షలకు చేరబోతున్నాయని.. దేశంలోనే ఇది ఒక గొప్ప విషయమన్నారు.

### ధరణితో విప్లవాత్మకమైన మార్పు

కొంతమంది అవగాహన లేక ధరణి గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధరణి ద్వారా అవినీతి తగ్గి పారదర్శకత పెరిగిందని చెప్పారు. గతంలో గిర్దావర్, తాసిల్దార్, వీఆర్వోకో కోపం వస్తే రికార్డుల్లో వివరాలు తారుమారు అయ్యేవని.. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ధరణి ఒక విప్లవాత్మకమైన మార్పుగా అభివర్ణించారు. రాష్ట్రంలో మిగిలిపోయిన భూసమస్యలను త్వరలోనే రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించబోతున్నామని తెలిపారు.

### ఓర్వలేక ఆర్థిక ఆంక్షలు

టీఆర్ఎస్ సర్కార్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై ఆర్థిక ఆంక్షలు పెట్టిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇక్కడ ఉన్న ఉచిత కరెంట్, రైతుబంధు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పథకాలు.. మహారాష్ట్రలో ఎం దుకు లేవు? అని బండి సంజయ్‌ని ప్రశ్నించా రు. మహారాష్ట్రలో రైతులు తమ పంటలు కొనాలని పాదయాత్ర చేస్తున్నారని గుర్తుచేశా రు. నిరుడు, ఈ ఏడాది మొత్తం కలిపి రూ.12 వేల కోట్లను కేంద్రం ఆపిందన్నారు. ఎఫ్ఆర్‌బీఎంలో రూ.15 వేల కోట్లు నిలిపేశారన్నారు. అయినా యావత్ దేశానికే తెలంగాణ దిక్సూచిగా మారిందన్నారు. కేంద్రం ఆర్థికంగా ఇ బ్బందులు పెడుతున్నా.. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగుతున్నాయని స్పష్టంచేశారు. 16 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్రం.. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పిందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభు త్వం ఇప్పటికే లక్షా 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. 50 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నడుస్తుందని తెలిపారు.

### కేంద్రం శ్వేతపత్రం విడుదల చేయాలి

ఉద్యోగ నియామకాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన నిజాంపేట తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో బీజేపీ ఘోరంగా విఫలమైందని అన్నా రు. ఏటా రెండు కోట్ల చొప్పున ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని బీజేపీ విస్మరించిందని ఆరోపించారు.

# మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి వేడుకలు

## తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రము లో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ మలిధశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాలులూ అర్పించారు వృద్దులకు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ బి సి సంఘం కడ్తాల మండల అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్ కడ్తాల్ ఉపసర్పంచ్ కదారి రామకృష్ణ కడ్తాల్ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి కడ్తాల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రేక్య తాండా సర్పంచ్ హరిచంద్ నాయక్ అల్మాస్ పల్లి సర్పంచ్ పోతుగంటి శంకర్ వార్డు సభ్యులు రాయికంటి బిక్షపతి మల్లయ్య గారు వివేకానంద యూత్ అధ్యక్షులు సిలివెరు మాధవులు కడ్తాల్ మండల అంబేత్కర్ యువజన సంఘాల అధ్యక్షులు సిద్దిగారి దాసు వి హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి కంబాల వెంకటేష్ నాయకులు కాలే వెంకటేష్ కొప్పు కృష్ణ పెద్దలు తప్పరి వెంకటయ్య సిద్దిగారి యాదయ్య అంబేత్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సిద్దిగారి మల్లేష్ పెద్దలు రాఘవా చారి రాగిపాని లింగాచారి బీజేపీ మండల అధ్యక్షులు మాన్య నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్ నాయక్ నాయకులు గురిగల్ల చంద్రయ్య పిప్పళ్ళ యాదయ్య నాయకులు మంగళ్ పల్లి నర్సింహా యువజన సంఘం నాయకులు క్యామ మహేష్ పోతుగాంటి మురళి కాలే అంజి వేణు నార్లకంటి లక్ష్మినారాయణ నార్లకంటి చంద్రశేఖర్ దగడ్ శివ నాయి వరికుప్పల మహేష్ మారమొని రాఘవేందర్ చిప్ప రాజు షరీఫ్ ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్యామ శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ళ శ్రీకాంత్ గిరిజన నాయకులు బలరామ్ నాయక్ గడ్డ మీద తాండా ఉపసర్పంచ్ రమణ నాయక్ కాకర్ల సత్యం కర్మల్ పహాడ్ ఎర్ర రామకృష్ణ అల్మాస్పల్లీ భాస్కర్ కంబాల మనోజ్, హ్యూమన్ రైట్స్ నాయకులు దశరథ్ ముదిరాజ్ అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాంతాచారికి నివాళులర్పించిన మాజి కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్



తెలంగాణ ఉద్యమంలో శ్రీ కాంతాచారి చేసిన ప్రాణ త్యాగం మరువబోమని బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పేర్కొన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా ఎల్ బి నగర్ లోని కామినేని హాస్పిటల్ చౌరస్తా వద్ద గల శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ కాంతాచారి చేసిన ప్రాణత్యాగం మరువబోమని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచిత స్థానం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిగ శ్రీధర్ నరేష్ చారి సల్వా చారి శనిగరపు స్వామి ఎస్ కె మహ్మద్ ఆనంద్ విజయ్ నేత బన్నాల సోమప్ప మధుసూదన్ రెడ్డి, అంసల సురేష్ కుమార్ మేడిగ రజిని రేణికుంట్ల రాఘవేందర్ సరస్వతీ తదితరులున్నారు.



## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు నిత్యావసర సరుకుల కిట్లను అందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఎల్లమ్మ బడ్డ, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయం వద్ద వికలాంగులకు నిత్యావసర సరుకుల కిట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంగ వైకల్యంతో కుమిలిపోవాల్సిన అవసరం లేదని, తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తోందని అన్నారు. దివ్యాంగులు ఆత్మ న్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసి అన్ని రంగాలలో విజయాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, బోయాకిషన్, రాములుగౌడ్, వరలక్ష్మి, వాలి నాగేశ్వరరావు, షకీల్ మున్నా, జీవన్ రెడ్డి, కూర్మయ్య, ఇంతియాజ్, మారుతి, ఖలీమ్, రవి, శేఖర్ పాల్గొన్నారు.

## వికలాంగులకు సన్మానం చేసిన బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో వికలాంగులుగా సన్మానం చేసిన టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ వికలాంగుల దినోత్సవ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపారు.వికలాంగులుగా వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని..వారి మేధా శక్తి తో ప్రపంచంలో వారికంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వికలాంగులను గుర్తించారని,సమాజంలో వారిని తక్కువ చూపు చూడకుండా వారికి పెద్ద పీట వేయాలని తెలిపారు.వారు అంగవైకల్యం తో ఉన్న వారి తేలివి తేటలో వారు ముందుకు వెళ్తున్నరని, ప్రభుత్వం 3వేల పెన్షన్ కాకుండా,5వేల పెన్షన్ అందజేయలని,వారికి అన్ని రంగాల్లో అవకాశంఇవ్వాలని తెలిపారు.వారిని అన్ని రకాలుగా అదుకున్నప్పుడే వికలాంగుల దినోత్సవనికి అర్థం ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపిపి చీర శ్రీశైలం,యాదగిరిగుట్ట, రాజపేట



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు, నమిలే మహేందర్ గౌడ్,ఎంపిటిసి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నర్సింహ,యాకుబ్, ఎండి.సలాం పాల్గొన్నారు.

## నీ ప్రాణ త్యాగపు లక్ష్యసాధన ఇంకా మిగిలే ఉంది: శ్రీకాంత్ చారి వర్ధంతి




మిర్యాలగూడ వార్తమిర్రర్ : మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి విద్యార్థి అమరుడు తన అమరత్వంతో యావత్ తెలంగాణ రాష్ట్ర సాధనకై ముందడుగు వేసిన విద్యార్థి కీ.శే. కాసోజు శ్రీకాంత్ చారి 13వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్లు షైక్ జావీద్, ఉదయ భాస్కర్, మలగం రమేశ్, ఉబ్బపల్లీ మధుసూదన్, అమృతం సత్యం, బల్లెం అయోధ్య, మాజీ కౌన్సిలర్ షైక్ జానీ, ఇరుగు వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, సర్పంచ్ మంజ్య నాయక్, గుడిపాటి సైదులు బాబు, షోయబ్, చెన్ను రాంరెడ్డి, దారగని వెంకటేశ్వర్లు, కుర్ర కాంతి కృష్ణకాంత్, కుర్ర శ్రీను, బైరం గోపి, సంపత్, వాంకుదోతు రమేశ్, దత్తు నాయక్ పాల్గొన్నారు.

## గ్రంథాలయం డైరెక్టర్గా నియమితులైన కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ కమటం రాధమ్మ వేంకటయ్య ని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరక్టర్ గా నియమించినందున శనివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని సన్మానిచడం జరిగింది... ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరక్టర్ నియమితులైన రాధమ్మవేంకటయ్య గారిని పూలమాల, శాలువాలతో సత్కరింఛి అభినందించారు తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి, జిల్లా, మండల ప్రజా ప్రతినిదులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అమనగల్ మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, బన్సీలాల్, టీఆరెఎస్ నాయకులు దుడ్డు ఆంజనేయులు యాదవ్, రూపం వెంకట్ రెడ్డి, అనంత రాములు, నరేందర్ నాయక్, యాదగిరి, బాలకిష్టి, రవి, జైపాల్,శ్రీను, శ్రీకాంత్, శివ, శ్రవణ్ పర్వతాలు, తదితరులు ఉన్నారు.



## శాసనమండలి చైర్మన్‌గా రాజ్యాంగబద్ధ పదవిలో వుండి రాజకీయాలు మాట్లాడడం విడ్డూరంగా ఉంది

### నల్లగొండ జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి

రంగారెడ్డి వార్త మిర్రర్ : నాటి సయ్యద్ ముఖస్సిర్ షా నుండి మొన్నటి స్వామీగౌడ్ వరకు..ఎంతో ఉన్నత ప్రమాణాలతో నిర్వహించిన ఆ పదవిని..సుఖేందర్ రెడ్డి పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నాడు అని నల్లగొండ జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. షర్మిలకు ,తెరాస పార్టీ గొడవను బిజెపి కి ఆపాదిస్తున్న తీరు సుఖేందర్ రెడ్డి అవగాహనా రాహిత్యాన్ని, మూర?త్వాన్ని తెలియ జేస్తున్నది అని అన్నారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కాగానే.. అప్పటిదాకా కొనసాగిన పార్టీ పదవులకే గాక ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామా ఇచ్చి.. అన్ని రాజకీయ పార్టీలకు సమానదూరం పాటించి, రాజకీయాల్లో ఉన్నత విలువలకూ, సంప్రదాయాలకూ అగ్రస్థానం కల్పించిన వెంకయ్యనాయుడు పని తీరును ఆదర్శంగా తీసుకోవాలి అని గుర్తు చేశారు. సుఖేందర్ రెడ్డి కి ప్రత్యక్ష రాజకీయాలపట్ల ఆసక్తి వుంటే.. మండలి పదవికి రాజీనామా చేసి వెళ్ళవచ్చు కానీ అయన ప్రస్తుత వైఖరి అనైతికంగాను.. అప్రజాస్వామ్యంగా నూ వున్నది అని మండిపడ్డారు సుఖేందర్ రెడ్డి రాజకీయ జీవితం మొత్తంగా ఫిరాఇంపు లమయం. అయన ఎక్కని రాజకీయ గడపలేదు. ఏళ్ల తరబడి సమైక్య వాదులతో అంటకాగి, పలు అధికారపదవులనుభవించి, ఇవ్వాళ బిజెపి ని, నాయకత్వాన్ని విమర్శించడం సమంజసంగా లేదు అని రాజశేఖర్ రెడ్డి చెప్పారు

## కోదాడ నియోజకవర్గం లో 12 గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కృషితో...



రంగారెడ్డి వార్త మిర్రర్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు శుక్రవారం కోదాడ నియోజకవర్గం చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బేతవోలు, జేరిపోతుల గూడెం, నారాయణపురం, రామాపురం, దుదియా తండా, కోదాడ మండలం కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తొగర్రాయి గ్రామానికి మునగాల మండలం మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆకు పాముల, కొక్కిరేణి, ముకుందాపురం, రేపాల ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలకోవా, తాడువాయి గ్రామాలకు అనంతగిరి మండలం త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వాయిల సింగారం గ్రామానికి ఆరోగ్య ఉపకేంద్రాలు మంజూరు అయినట్లు బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. ఒక్కొక్క ఆరోగ్య ఉప కేంద్రానికి 20 లక్షల చొప్పున బడ్జెట్ మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తేవాలని లక్ష్యంతో పల్లె దవఖానాలు ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు పేదలకు స్థానికంగా వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మల్లయ్య యాదవ్ అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఉచితంగా కంటి వైద్యం అందించాలని త్వరలో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించబోతున్నామని ఆయన అన్నారు ప్రజలందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలంగాణ రాష్ట్ర సీఎం ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు



## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు

రంగారెడ్డి వార్త మిర్రర్ : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని బాబుల్ గావ్ గ్రామంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి నరసింహ రావు పర్యటించారు రైతుల వ్యవసాయ క్షేత్రాలలో పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా లో నమోదు చేసుకోవాలని సూచించారు అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ పెట్టుబడి సాయం అందాలంటే తప్పనిసరిగా రైతులు మీ సేవ కేంద్రాలలో ఈ కేవైసీ చేసుకోవాలని తెలియజేశారు అలాగే యాసంగి పంటలపై అవగాహన కల్పించారు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రైతులు పంటల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించాల్సిందిగా అధికారులకు సూచించారు జిల్లా వ్యవసాయ అధికారి వెంట కంగ్టీ మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ గ్రామ రైతులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుని కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ కృష్ణ దేవర్య కాపు సంక్షేమ సంఘం నాయకులు

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని శ్రీ కృష్ణ దేవర్య కాపు సంక్షేమ సంఘం నాయకులు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుని కాపు భవన నిర్మాణ పనులు గురించి కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో కలిసిన కాపు సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో కాపు సంగం నాయకులు చెక్క సురేష్, అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రవికాంత్ , దుర్గ , రామకృష్ణ , నాగబాబు , రవి , మహేష్ , శ్రీను , డివిజన్ సెక్రటరీ నవాబ్ , మురళి , చందు, శ్రీను నగేష్ పాల్గొనడం జరిగింది.



## డ్రైనేజ్ రోడ్ల పనులను పరిశీలించిన గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి (గురుస్వామి)

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం బాలాజీ లేఔట్ మరియు ప్రిస్టిన్ ప్యాలెస్ పరిధిలో డ్రైనేజ్ మరియు రోడ్ల పనులను పరిశీలించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి అనంతరం మాట్లాడుతూ డివిజన్లో డ్రైనేజీ సిసి రోడ్ పనులను తరగతిగా పూర్తి చేయాలని ప్రతి వాడకు డ్రైనేజీ సిసి రోడ్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, నగేష్, టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ట్రెజరర్ బంగారయ్య , ప్రిస్టిన్ ప్యాలెస్ ప్రెసిడెంట్ ప్రసాద్ కమిటీ మెంబర్స్ తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : దివ్యంగా విద్యార్థులకు తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతలు పంచి మానసిక శారీరక ఎదుగుదలకు దోహదపడాలని శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా భవితా కేంద్రం మిర్యాలగూడ లోని భవిత వికలాంగుల కేంద్రం ను సందర్శించి దివ్యాంగ విద్యార్థుల వైకల్యాలను తెలుసుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి మానసిక శారీరక స్థాయిని బట్టి భవిత కేంద్రాలలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అభ్యసన కృత్యాలు నిర్వహిస్తున్నారని, శారీరక వైకల్యాన్ని బట్టి ఉపకరణాలు అందిస్తున్నామని తెలిపారు. జన్మతః లోపాల వలన కొన్ని వైకల్యాలు కలిగిన పిల్లలు జన్మిస్తున్నారని తల్లిదండ్రులు అటువంటి వైకల్యాలు కలిగిన పిల్లలను భారంగా భావించవద్దని పిల్లల అభిరుచులు అలవాట్లు ఇష్టాలను గౌరవిస్తూ ప్రోత్సహిస్తే వైకల్యాలను జయిస్తారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 450 మంది అంగవైకల్యం కలిగిన దివ్యాంగ విద్యార్థులు ఉన్నారని 90 శాతం ఉపకరణాలు ప్రభుత్వం ద్వారా అందించామని మిగిలిన వారికి ప్రతిపాదనలు అందగానే అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆధునిక వైద్యం అవసరమైన వారిని గుర్తించి కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు సంప్రదించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు నూకల సరళ హనుమంత రెడ్డి, సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య, మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్ మాలోత్ రవీందర్ నాయక్, ప్రత్యేక ఉపాధ్యాయులు బ్రహ్మాచారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీకాంతా చారి 13వ వర్ధంతి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్..ఈ రోజు రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ లో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతా చారి 13వ వర్ధంతి సందర్భంగా చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ఎల్.బి నగర్ చౌరస్తా లో శ్రీకాంతా చారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు గట్టు శ్రీనివాస్ రమణ రెడ్డి తిరుమల్ రెడ్డి నరహరి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## లక్ష మందితో 'సగర గర్జన' భారీ బహిరంగ సభ

### నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు సందుపట్ల లక్ష్మణ్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ : హైదరాబాద్ నగరంలో సగర గర్జన పేరుతో చేపట్టే ఈ బహిరంగ సభ ద్వారా ప్రభుత్వానికి, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు తమ కులం యొక్క చైతన్యాన్ని చాటనున్నట్లు తెలిపారు. సగరుల న్యాయమైన డిమాండ్ల సాధన కు రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు

## గురుకులాల్లో 1200 పోస్టులు..ఈ నెలలోనే నోటిఫికేషన్లు



రంగారెడ్డి వార్త మిర్రర్ : గురుకులాల్లో 12 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు గురుకుల విద్యాసంస్థల నియామకాల బోర్డ్ సిద్ధమవుతోంది. డిసెంబర్ మూడో వారంలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. గురు కులాల్లో 9036 పోస్టులకు గతంలోనే అనుమతులు రాగా మరో మూడు వేల ఉద్యోగా లకు ఆర్థిక శాఖ ఆమోదం రావాల్సి ఉంది. ఒకేసారి 1200 పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వాలని భావిస్తున్నారు. వీటిలో టీజీటీ, పీజీటీ పోస్టులే ఎక్కువగా ఉన్నాయి



## కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలచిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : ఏడాది క్రితం ఆత్మ హత్య చేసుకున్న దత్తప్పగూడ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త కీ"శే" ముక్కెర్ల రమేష్ కుటుంబానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి 25 వేల ఆర్థిక సహాయం చేశారు ఇట్టి కార్యక్రమంలో దత్తప్పగూడెం గ్రామ మాజీ ఎంపిటిసి ఎలుగు పార్వతమ్మ యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లందాస్ వెంకన్న ముక్కెర్ల మల్లేష్ నారామల్ల రవి ఎలుగు లింగస్వామి యూత్ నాయకులు వంగూరు శ్రీకాంత్ పవిరాల రాంబాబు గనగాని లింగస్వామి తోట నరేందర్ ముక్కెర్ల యాదగిరి గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు



## చిన్న అయిలయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : మోట కొండూరు మండలం చేదేపల్లి గ్రామంలో మార్కె రాజు గౌడ్ తండ్రి మార్క్ చిన్న ఐలయ్య ఇటీవల పరమపదించడం జరిగింది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐలయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో గంగరాజు సిద్దయ్య కొమురెల్లి బుచ్చిరెడ్డి కొమురెల్లి జనార్ధన్ రెడ్డి గంగరాజు శ్రీనివాస్ సుధగాని నవీన్ గంగరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## అనారోగ్యంతో బాధపడుతున్న పద్ధతి కృష్ణయ్యకు ఆర్థిక సహాయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పబ్బతి కృష్ణయ్య గత కొద్ది కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5,000 రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిండి సత్యనారాయణ రెడ్డి,మంద అల్వాల్ రెడ్డి,బండపల్లి పరమేశ్వర్, బన్నే మల్లయ్య,బాల జంగయ్య,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,ఆవ గణేష్,హసన్,షఫీ, తదితరులు పాల్గొన్నారు




## అనునిత్యం విద్యార్థుల ఎదుగుదల కోసం పోరాటం చేస్తున్న తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

చేవెళ్ల వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం న్యాలట గ్రామం మండల పరిషత్ పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి క్రీడా దుస్తులు పంపిణీ ఉప్పల వెంకటేష్ కు విద్యార్థుల ప్రత్యేక కృతజ్ఞతలు. ఘనంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో న్యాలట గ్రామంలో 64 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు న్యాలట గ్రామ సర్పంచ్ లక్ష్మీ సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు,మీరు పుట్టిన ఈ గడ్డకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అని అన్నారు గ్రామ సర్పంచ్ లక్ష్మీ సత్యనారాయణ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మా ఊరి గ్రామ ప్రజల విద్యార్థుల తరపున ప్రత్యేకంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఇంకా మంచి మంచి పదవులు చేపట్టాలని కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిని మేడం స్కూల్ చైర్మన్ శివ శంకర్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ సత్యనారాయణ ఉప సర్పంచ్ కుమార్ వార్డు మెంబర్ విట్టలయ్య గ్రామస్తులు మల్లయ్య ఎల్లయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కొండపాక మండలం రవీంద్రనగర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐ డి కార్డు, బెల్టుల పంపిణీ

సిద్దిపేట వార్త మిర్రర్ : కొండపాక మండలం రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో టిఆర్ఎస్ పార్టీ రవీంద్ర నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడెల మల్లేశం ఆర్థిక సహాయ సహకారంతో విద్యార్థులకు ఐడి కార్డు మరియు బెల్టుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, గ్రామ సర్పంచ్ వాసరి లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు తో కలిసి టిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ చేతుల మీదుగా అందించడం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చాలా కృషి చేస్తుందని తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మనందరి సహాయ సహకారాలతో ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు టీఆర్ఎస్ పార్టీ రవీంద్ర నగర్ గ్రామ అధ్యక్షుడు కోడెల మల్లేశం సొంత ఖర్చులతో ఐడి కార్డు మరియు బెల్టులను అందించడం పట్ల అభినందిస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడెల మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి గారు ,ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కనకారావు, తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.





## అమరవీరుల జ్యోతి యాత్రను విజయవంతం చేయండి

### రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి

అఖిల భారత కిసాన్ సభ 35వజాతీయ మహాసభలు డిసెంబర్ 13 నుండి 16వ తేదీలలో కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ లో జరగబోతున్నాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ మహాసభలను పురస్కరించుకొని దేశంలో ఉన్నటువంటి రైతాంగ ఉద్యమం జరిగినటువంటి రెండు ప్రాంతాల నుండి అమరవీరుల జ్యోతి యాత్ర బయలుదేరబోతున్నదని, అందులో ఒకటి తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గ్రామమైన కడివెండి నుండి కేరళ రాష్ట్రం త్రిశూర వరకు అమరవీరుల జ్యోతి యాత్ర బయలుదేరబోతున్నది ఈ యాత్ర మిర్యాలగూడకు ఈనెల 5వ తేదీన సాయంత్రం 5:00 చేరుకుంటుందని ఈ యాత్రకు మిర్యాలగూడ నియోజకవర్గం లో ఉన్నటువంటి రైతులు, ప్రజాతంత్ర బాధ్యులు రైతాంగ ఉద్యమ సానుభూతిపరులు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నటువంటి ప్రజానీకం అందరు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ అనేక రైతాంగ పోరాటాలను చేసిందని కోట్లాది ఎకరాల భూములను పేదలకు పంచిందని నాటి నుండి నేటి వరకు భూస్వామ్య విధానం రద్దు కొరకు పోరాటాలు చేస్తున్నామని అన్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో భాగంగా తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం లో భూస్వామ్య గుండాలు రజాకార్లు నైజం పోలీసు చెత హత్య గావించబడ్డ దొడ్డి కొమరయ్య స్వగ్రామం నుండి యాత్ర బయలుదేరబోతు%శీ%దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్,మల్లు గౌతమ్ రెడ్డి,శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రెమదాల పరశురాములు, శీను ,వరలక్ష్మి, జిట్టంగి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## జాగృతి అధ్యక్షురాలు కవిత పై నిరాదారమైన అరోపణలను ఖండించిన కప్పాటి పాండురంగా రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తామిర్రర్ : కేసీఆర్ తెరాసను ఇరుకున పెట్టడానికి ఎమ్మెల్సీ కవిత పై బిజెపి చేస్తున్న సంబద్ధమైన నిరాధార ఆరోపణలు ఖండిస్తున్నామని టిఆర్ఎస్ మాజీ కార్యదర్శి కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఉద్యమ నాయకురాలు జాగృతి అధ్యక్షురాలు కవిత తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సిబిఐ కవితకు ఇచ్చింది కేవలం వివరణ కోసం ఇచ్చిన నోటీసులు మాత్రమేనని దాన్ని బిజెపి నేతలు ఏదో జరిగి పోయినట్లు అసత్య, అవాస్తవ ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్సీ కవిత సిబిఐకి సహకరిస్తానని ప్రకటించినట్లు ఎమ్మెల్యేల కొనుగోలులో నిందితులుగా ఉన్న బిజెపి వారు సిట్ ముందుకు ఎందుకు రాలేకపోతున్నాను అని ప్రశ్నించారు. కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ పెట్టి కేంద్రంలో ప్రకంపనాలు సృష్టిస్తుండడంతో దిక్కు తోచని పరిస్థితులలో బిజెపి నేతలు జంకుతున్నారని అందుకే ఇలాంటి అవాస్త మైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. బిజెపి కేంద్ర పెద్దలు చేస్తున్న అవినీతిని బట్టబయలు చేస్తారని దేశంతో ఇలాంటి తప్పుడు నోటీసులు పంపిస్తున్నారన్నారు ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చిన ముందుగా సిబిఐని మోదీ అమిత్షా పంపించడం సర్వసాధారణమని ప్రజలందరికీ ఈ విషయం తెలుసునని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పోరాటం వల్ల వచ్చన తెలంగాణ రాష్ట్రం వల్లే ఈరోజు బండి సంజయ్ పార్టీ అధ్యక్షుడు అయ్యాడని గుర్తు చేశారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు తీరు మార్చుకోకుంటే తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొవడం ఖాయమని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.

# దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి: తాసిల్దార్ తబితారాణి

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 03/12 : తెలకపల్లి దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని తాసిల్దార్ తబితారాణి అన్నారు శనివారం మండల కేంద్రంలోని భవిత విలీన విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని తహసీల్దారు తబితారాణి ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, దివ్యాంగులు కూడా సమాజంలో అందరితో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.అలాగే వారి పట్ల ఎవరు కూడా వివక్ష చూపరాదని అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పాఠశాల స్థాయి పరీక్షల్లో ప్రత్యేక మినహాయింపులు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు అలాగే భవిత విలీన విద్యావనరుల కేంద్రం ద్వారా అందించే సేవలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు స్థానిక విమల్ కేర్ వెల్ వైద్యులు డాక్టర్ వై వి చలం తన సొంత డబ్బులతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి మరియు ఐఈఆర్పిలు కడుకుంట్ల రాజవర్ధన్ రెడ్డి, బాల్ నరసింహ, ఎంఐఎస్ కాశీనాథ్,వెంకటేష్ మరియు సిఆర్పిలు రేణయ్య, శ్యాం సుందర్ మరియు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరించిన ఏబీవీపీ నాయకులు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి డిసెంబర్ 9 10 11 జగిత్యాల లో తేదీన జరిగినటువంటి ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆమనగల్ పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి 41 వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను విడుదల చేయడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి గోరటి భరత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లండన్ మల్లేష్ ఏబీవీపీ నాయకులు శేఖర్ శంకర్ మల్లేష్ రాము చరణ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## పోతంశెట్టి చక్రపాణి దశదిన కర్మకు హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు సుద గాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణ కేంద్రంలో ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో మాజీ మదర్ డైరీ చైర్మన్ మాజీ భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ పోతన శెట్టి చక్రపాణి దశదిన కర్మ కు హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదాగాని హరిశంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పోతంశెట్టి వెంకటేశ్వర్లు భువనగిరి బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియామకమైన సున్నం భాస్కర్ ను సన్మానించిన మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూర్గోజు బాల బ్రహ్మం

సిద్ధిపేట వార్త మిర్రర్ : ఈరోజు కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియామకమైన సున్నం భాస్కర్ ను కొండపాక మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు బురుగోజు బాల బ్రహ్మం మరియు మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాదు పల్లి కనక సేనగౌడ్, ఎస్ఎంసి చైర్మన్ బాలరాజు యాదవ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోలా స్వామి ముదిరాజ్, నాయకులు ఆలకుంట్ల రాజయ్య, చింతల భాస్కర్, ఘనమైన కనకయ్య, భూపాల్ రెడ్డి, సార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మృతిని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన ఐక్యత ఫౌండేషన్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల పరిధిలోని రాంనుంతల గ్రామంలో గడిగె నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, తక్షణ సహాయంగా వారి కుటుంబ సభ్యులకు 5 000 వేల రూపాయల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, మాజీ ఎంపిటిసి పంతు, వార్డు మెంబర్ రవి, తావు, శేఖర్, యాదయ్య, రవి, ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి సన్మానం

### వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : కల్వకుర్తి నియోజకవర్గం లోని అజిలాపూర్ గేట్ నుండి బైరాపూర్ వరకు బి టి రోడ్డు కేటీఆర్ మరియు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గార్లకు ప్రతిపాదన పంపిన సందర్భంగా గౌరవనీయులు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ని అజిలాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్దగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుందవరం విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కాలె.వెంకటేష్ కురుమ, కొప్పుల.జగన్ గౌడ్,పోలె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి కల్వకుర్తి లో జరిగిన పలు వివాహవేడుకలలో పాల్గొన్నారు.



## శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ తొలి పొద్దు కాసోజ్ శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎట్టి ఆంజనేయులు మరియు రమేష్, భాను, ప్రశాంత్, నరేందర్, లాడెన్,రాజు,తదితరులు పాల్గొన్నారు



## చిన్న కుమారుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మార్చాల గ్రామం మాజీ సర్పంచ్ వట్టపు కృష్ణయ్య మనవడి జన్మదిన వేడుకల్లో పాల్గొని రియాన్స్ ప్రియాన్స్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా జెడ్పి చైర్మన్ బాలజి సింగ్ ఠాగూర్ కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు కల్వకుర్తి కెఎన్ఆర్ యువసేన పాల్గొనడం జరిగింది

## తెలకపల్లి గ్రామములో మంచినీటి సమస్యను పరిష్కారిచాలి

### గ్రామ యూవకులు మరియు (బి యెస్ పి )మండల అధ్యక్షుడు ఆర్ శివశంకర్

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 03/12 : తెలకపల్లి మండల కేంద్రంలో తెలకపల్లి గ్రామ వాసులందరూ కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి తాగునీళ్ల కలుషితం,నీళ్లు సరిగ్గా రాకపోవడం గురించి వినతి పత్రం అందజేశారు... అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి మంచినీళ్లు నుంచి పురుగులు, చెత్త బుదద రావడం జరుగుతుందని ఆ నీళ్లు తాగడం వల్ల అనేక రకమైన రోగాలు ప్రజలకు వస్తున్నాయని, వెంటనే సురక్షితమైన నీరును తమకు అందజేయాలని కోరారు....ఈ కార్యక్రమంలో మల్లేష్, భోగరాజు రమేష్, భాషను మల్లేష్, రెడ్డపాకుల శివశంకర్, సందీప్,లక్ష్మణ్,శివ,యువత తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03 : కోరుట్ల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో బహుమతి ప్రధానం చేశారు.దివ్యాంగుల విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.విద్యలో రాణించాలని కోరారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లలను చాలా ప్రేమతో ఓర్పుతో వారి యొక్క అవసరాలను గుర్తించి వారికి తోడ్పాటు అందించాలని ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీ. జి .భూపతి ,వార్డు కౌన్సిలర్ జి.గంగాధర్, ఐ ఈ ఆర్ పి వి.భాగ్యలక్ష్మి ,ఫిజియోథెరపీ డాక్టర్.పి.గంగాధర్ ,మార్కెండేయ వీధి పాఠశాల హెచ్ఎం మీరాబాయి, సి ఆర్ పి. పి.గంగాధర్,మన్విత,జ్యోతి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.





### దివ్యాంగులను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తోన

## టిఆర్ఎస్ పార్టీ: దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఎల్.బి.నగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలో జ్యోతి క్లబ్ నందు జరిగిన హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగ వైకల్యంతో కలత చెందవలసిన అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని దివ్యాంగులకు శుభాకంక్షలు తెలిపారు. దివ్యాంగులు ఆత్మ న్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మసైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నాయకత్వంలో దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగంలో ఉందన్నారు. దివ్యాంగులకు 3,016 రూపాయల ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లు చేతికర్రలు త్రీవీలర్ స్కూటీలను అందిస్తున్నామన్నారు. అనంతరం పలువురు దివ్యంగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ డిప్యూటీ కమిషనర్లు సురేందర్ రెడ్డి కృష్ణయ్య మారుతి దివాకర్ మరియు పలువురు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాలధారణ ఆరోగ్యానికి ఎంతో మేలు

**హిందూ సంస్కృతి నియమ - నిబంధనలకు నిదర్శనం.**

**నిత్యజీవితంలో చెడు వ్యసనాలను దూరం చేసి మంచి అలవాట్లు నేర్పే దీక్షా**

**బాలాపూర్ లో జరిగిన అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న శ్రీరాములు.**

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : నిత్యజీవితంలో చెడు వ్యసనాలను దూరం చేసి మంచి అలవాట్లను నేర్పే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు ఇవాళ మధ్యాహ్నం బాలాపూర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన 18వ మెట్టు గురుస్వామి హీరేకార్ చిరంజీవి మహాపడి పూజ కార్యక్రమంలో శ్రీరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.41 రోజుల పాటు మాలధారణలో కఠిన నియమ నిష్టలతో స్వాములు హరిహరసుతుడి నామస్మరణలో తరిస్తారని గుర్తు చేశారు. అయ్యప్ప స్వాముల భజనలతో మహేశ్వరం నియోజకవర్గం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని హర్షం వ్యక్తం చేశారు అందెల శ్రీరాములు యాదవ్.ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ జీఎస్ జోరాల ప్రభాకర్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుండె నాగార్జునబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు దొడ్డి శ్రీశైలం సహా బీజేపీ బీజేవైఎం నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతనివ్వండి

## విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్‌కి వినతి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కార్పొరేట్ జ్యువెలర్స్ షాప్ ల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతను అందించాలని మండల కేంద్రంలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతివృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు,స్వర్ణకారుల మనుగడను దెబ్బతీసే విధంగా కార్పోరేట్ తరహాలో నూతనంగా జువెలరీ షోరూంలు విరివిగా ఏర్పడుతున్నాయన్నారు, అనాదిగా తమ కులవృత్తులనే నమ్ముకుని వృత్తిపైనే ఆధారపడి స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని వివరించారు, బంగారం పనులు తక్కువ అవడం మూలంగా గత రెండు నెలల కాలంలో సుమారు ఐదు కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటన చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు, ఆ పరిస్థితిలో అలాగే కొనసాగుతున్న కాలంలో అనేక స్వర్ణకార కుటుంబాలు బలస్మరాణానికి పాల్పడే అవకాశం ఉందని అన్నారు, వృత్తిదారులకు కాపాడుటకుగాను కొంత వెసులుబాటు కల్పించవలసిందిగా కోరుతున్నామన్నారు. ప్రభుత్వ పరంగా చేతి వృత్తిదారులకు రాయితీతో కూడిన రుణాలు అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు, కార్పొరేట్ జువెలరీ షాపులలో సాధారణ షాపులలో పూస్తే,మెట్టెలు అమ్మకుండా ప్రభుత్వము ద్వారా ఒక జీవోను తీసుకువచ్చి మా చేతివృత్తులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర చారి, కోశాధికారి కొండోజు భీష్మాచారి,సొల్లేటి యాదగిరి,కట్ల భాస్కరాచారి,వజ్రాల వెంకటాచారి,విజయ్ కుమార్, మహేశ్వరం నాగభూషణ చారి, వెంకటాచారి,రాచకొండ రమేష్, కొండపర్తి నరసింహ మల్లారెడ్డి, రాచకొండ శ్రీనివాస్ చారి, కుమార్,శివ,రాజు తదితరులు పాల్గొన్నారు



## పరమార్శ

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 03 : కథలాపూర్ మండల జడ్పీటీసీ నాగం భూమయ్య కూతురు నాగం వస్మిత ఇటీవల మరణించిన విషయం తెలిసి జడ్పీటీసీ నాగం భూమయ్య స్వగ్రామమైన చింత కుంటలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపిన శాసన సభ్యులు చెన్నామనేని రమేష్ బాబు మాజీ ఎమ్మెల్సీ నారదాస్ లక్ష్మణ్ రావు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి వారి వెంట కథలాపూర్ మండల ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు,వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు,ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బొడ్డు బాలు ,సర్పంచులు గోపు శ్రీనివాస్, సరోజ సీతారాం,ఎంపీటీసీలు గంగం దేవేంద్ర గంగ రెడ్డి, వేముల గంగారాజం,కొండ ఆంజనేయులు,మాల్యాల రమేష్,జిల్లా రైతు సమితి సభ్యులు చిటి విద్య సాగర్ రావు,బద్ధం మహేంధర్,మహిళ నాయకురాలు గోదావరి, గ్రామ మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు





## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారికి చేయుత

హుజూర్ నగర్ డిసెంబర్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పొంచర్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వనపర్తి ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు కుటుంబానికి చిరు వ్యాపారం చేసుకునేందుకు తోపుడు బండి అందజేశారు. సుమారు పదివేల రూపాయలు విలువ చేసి తోపుడు బండిని శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి పిన్నాని కోటేశ్వరరావు వర్మ ప్రభావతి టి యుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, సోమ గాని రాంప్రసాద్, కున్ రెడ్డి నాగిరెడ్డి, బోళ్ళ గోవిందరెడ్డి, ఐదు మల్ల అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. హుజూర్ నగర్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ దళపతి ఆర్థిక సహకారంతో తోపుడు బండిని బహుకరించగా ఆయనను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందించారు




## జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్ ఘన సన్మానం

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం, మాచర్ల గ్రామ పరిధి పివి ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ సర్పంచ్ కృష్ణయ్య మనవడి పుట్టిన రోజు వేడుకకు ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో కలిసి చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణ రెడ్డి ,గ్రామ వార్డు సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కల్వకుర్తి మండలానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు బాలాజీ సింగ్ టాగూర్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు



## అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహొత్సవ కార్యక్రమం పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

జీడిమెట్ల, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గోదావరీ హోమ్స్ లో గుండా వెంకటయ్య మరియు లక్ష్మి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో సుమేర్ సింగ్, సంజీవ్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, శ్రీనాథ్,జ్ఞానవర్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు కె ఎస్ జి ట్రస్ట్ చేయూతనిస్తుంది : కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పటేల్ గూడ, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : కె ఎస్ జి ట్రస్ట్ మహిళలకు చేయూతనందిస్తుందని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలోని హరివిల్లు టౌన్ షిప్ లో కె ఎస్ జి ట్రస్ట్ ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తయిన సందర్భంగా శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మహిళలు కుట్టిన డ్రెస్సెస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ని స్థానిక మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

### విశ్వకర్మ స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి




సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విశ్వకర్మ స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి అన్నారు మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఏర్పాటుకు తన ప్రాణాన్నే పణంగా పెట్టి ఆనాడు తొలిఅమరుడుగా మరణించిన శ్రీకాంతాచారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర చారి, కోశాధికారి కొండోజు భీష్మాచారి,సొల్లేటి యాదగిరి,కట్ల భాస్కరాచారి,వజ్రాల వెంకటాచారి,విజయ్ కుమార్, మహేశ్వరం నాగభూషణ చారి, వెంకటాచారి,రాచకొండ రమేష్, కొండపర్తి నరసింహ మల్లారెడ్డి, రాచకొండ శ్రీనివాస్ చారి, కుమార్,శివ,రాజు తదితరులు పాల్గొన్నారు

# హుజుర్‌నగర్‌లోని భవిత కేంద్రం నందు ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

సూర్యాపేట డిసెంబర్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ లో శనివారం ఎన్ ఎస్ పి క్యాంపు నందలి భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్ విద్యాశాఖ ,సూర్యాపేట జిల్లా ఆధ్యర్యంలో " ప్రపంచ దివ్యాన్గుల దినోత్సవము" ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్ర్యక్రమంకు మండల విద్యాధికారి సైదా అధ్యక్షత వహించడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాన్గుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని మరియు సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు,ఉచిత ఆపరేషన్స్ మరియు అలోవెన్సెస్ తదితరములు అన్ని ఇవ్వడం జరుగుతుందని,ఫిజియోథెరపి సేవలు గూడా ఇవ్వడం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఐ.ఈ.ఆర్.పి. సేవలను వినియోగించుకోవాలని కోరనైనది. అటుపిమ్మట ముదిగొండ రవికుమార్ (మేఘన హాస్పిటల్ - మెడికల్ షాప్) చిన్నారులకు ఇచ్చిన 30 దుప్పట్లను మండల విద్యాధికారి సైదా నాయక్ చిన్నారులకు ఇవ్వనైనది.తదనంతరం ఆటలలో పాల్గొన్న ప్రతి ఒక్క చిన్నారికి బహుమతిని అందిచడం జరిగింది,ర్యాలీ నిర్వహించడం కుక్కల మధుబాబు నిఘా పేపర్ రిపోర్టర్ ఈ కార్యక్రమంనాకు విచ్చేసిన దివ్యాంగ చిన్నారులకు,వారి తల్లిదండ్రులకు బగారా రైస్ విత్ చికెన్ తో కూడిన భోజనం ను సమకూర్చడం జరిగింది.అలాగే నందిపాటి సైదులు (ప్రధానొపాధ్యాయులు- మరిగూడెం) వారి బాబు తేజా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు పండ్లు,స్వీట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.స్ (బి) ప్రధానొపాధ్యాయులు రాధాదుర్గ మేడం ,ప్రాథమిక




పాఠశాల ప్రధానోపాధ్యాయులు యతీపతిరావు ఐ.సి.డి.స్ హుజూర్ నగర్ సూపర్వైజర్లు హేమాదేవి,నిర్మల మేడమ్స్ ,ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా ఐ.ఈ.ఆర్.పి లు పెండెం శ్రీనివాస్ ,గోవింద్ , సి.ఆర్ పీ లు సైదులు,రమేష్,బ్రహ్మం .ఎం ఐ స్ ( సమీనా మేడం,ఎల్ డి ఎ అబ్దుల్ అలీం,మెసెంజర్ జయరాజు ,కేర్ గివ్ వాలంటీర్ నాగమణి మరియు హుజుర్నగర్ మండలం నందలి దివ్యాంగ చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ ఎదుట జర్నలిస్ట్‌ల ఆందోళన

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : జర్నలిస్టు స్థలాలలో నిర్మాణాలు చేపడుతున్న వారికి జగద్గిరిగుట్ట పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ జర్నలిస్టులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. కూకట్ పల్లి జర్నలిస్టులకు సర్వే నెంబర్ 57 శంశీగూడ లో 2175 గజాల స్థలం 2015లో 58 మంది విలేకరులు కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇట్టి ఈ ఏడాది ఆగస్టు లో స్థలంలో హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. చుట్టూ పెన్సింగ్ వేశారు. కొందరు అక్రమార్కులు ఫెన్సింగ్ తొలగించి అక్రమంగా గదులను నిర్మించారు. తమ స్థలం లో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని పలుమార్లు జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా పట్టించుకోలేదు. స్థలములో అక్రమంగా నిర్మాణం కాకుండా చూస్తామని చట్ట ప్రకారం వెళ్లాలని సి ఐ సైదులు విలేకరులకు చెప్పి సముదాయించారు.కానీ అక్రమార్కులను అడ్డుకోవడంలో విఫలమయ్యారు. ఇదే ఆసరాగా చేసుకొని అక్రమార్కులు తిరిగి శుక్రవారం రాత్రి మరో మారు అదనపు గదులను నిర్మించారు. ఇదే విషయాన్ని తిరిగి పోలీసుల దృష్టి కి శనివారం ఉదయం తీసుకెళ్లగా స్పందించకపోవడంతో విలేకరులు ఆగ్రహించారు. పోలీసుల ప్రోత్సాహం తోనే అక్రమార్కులు తమ స్థలం లో నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. పోలీసు స్టేషన్ ఎదుట బైటయించి ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విలేకరులను స్టేషన్ లో ఉన్న పోలీసులు సముదాయించేందుకు ప్రయత్నం చేశారు. సి



ఐ న్యాయం చేస్తామని హామీ ఇయ్యడం తొ శాంతి ఇంచారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, జర్నలిస్ట్ సంఘం నాయకులు పరమేష్, ఆర్కె దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం జరిగింది. పాఠశాలకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రుచి, శుచి కరమైన వంటలను తయారు చేసి ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించారు. రకరకాలైన వంటకాలతో ప్రదర్శన ఆకర్షణీయంగా కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది నరేందర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను విద్యార్థులు బాల్య దశ నుండే అలవాటు చేసుకోవాలని, బలవర్ధకమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జంక్ ఫుడ్ కు పిల్లలు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని అన్నాడు. ఉత్తమమైన వంటకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, డైరెక్టర్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పెద్ది పద్మ, నమ్మూల ఆనంద్, యాకారి యాదయ్య, కందుల గణేష్, శమీ మున్నీసా బేగం, అలీముద్దీన్,ఎస్ జ్యోతి, జుబేదా, స్వాతి సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, మౌనిక, ప్రసన్న, నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి: ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఎల్ బి నగర్ లోని కామినేని హాస్పిటల్ చౌరస్తా వద్ద గల శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ తొలిఅమరుడు శ్రీకాంతాచారి చేసిన ప్రాణత్యాగం మరువబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వర్ణకార సంఘం రాష్ట్ర అద్యక్షులు వింజమూరి రాఘవా చారి గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ నర్సింహా గౌడ్ తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి రాఘఫణి సతీశ్ కుమార్ చారి పండాల రాజశేఖర్ గౌడ్ సల్వా చారి మేడిగ శ్రీధర్ ఎమ్.ఎస్ కుమార్ ఎస్.కె మహ్మద్ రామదాసు లక్ష్మణా చారి పోతులూర చారి శ్రీకాంత్ గౌడ్ నరేష్ చారి శనిగరపు స్వామి, భీష్మాచారి వనం ఆనంద్ విజయ్ నేత బన్నాల సోమప్ప రామకృష్ణ సిద్దేశ్వర్ రత్నమా చారి మధుసూదన్ రెడ్డి అంసల సురేష్ కుమార్ మేడిగ రజిని రేణికుంట్ల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

## మహమ్మద్ ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తా

### నన్ను గెలిపించిన వారికి ధన్యవాదాలు.

### ముస్లిం కమిటీ నూతన అధ్యక్షుడు. మహమ్మద్ కూతుభోద్దీన్ పాషా



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 03 : ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని. ఏ సమయంలో అయినా సరే ప్రతి పనికి ముందు ఉండి సహాయం అందజేస్తానని సెంట్రల్ ముస్లిం కమిటీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. శుక్రవారం జరిగిన ముస్లిం కమిటీ ఎన్నికలలో తనపై నమ్మకంతో అత్యధికంగా ఓట్లు వేసి తన గెలుపుకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ముస్లిం మైనార్టీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని. ముస్లిం ల అభివృద్ధి కోసం పోరాటం చేస్తానని తెలిపారు. పెండింగ్ లో ఉన్న షాదిఖానా, ఉర్దూ మీడియం పాఠశాల భవనం నిర్మాణం కోసం, ముస్లిం స్మశాన వాటిక, మసీద్ ల అభివృద్ధి కి ప్రత్యేక నిధుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు.

## కోరుట్ల మోటర్ సైకిల్ వర్క్ షాప్ సోసైటీ అధ్యక్షులు గా కట్కం గోవర్ధన్.



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 03 : కోరుట్ల మోటర్ సైకిల్ సంఘ సభ్యుల సమావేశం లో గంగుల రాందాస్ అధ్యక్ష తన కొత్త బాడీ ఏ న్ను కోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు, ఆడెపు శంకర్, అధ్యక్షులు, కటుకం గోవర్ధన్, ఉప అధ్యక్షులు, ఏం. డి. వాజీద్, ప్రధాన కార్య దర్శి, అల్లే రమేష్, సహాయ కార్య దర్శి వడ్ల కొండ రమేష్, కోశాధికారి మండళోజి అంజయ్య, కార్య వర్గ సభ్యులు గా అల్లే నాగరాజు, మాసవత్తిని రాంచంద్రం, బెజ్జరపు హరికృష్ణ, బుర్ర చందు, తాటికొండ రమేష్, అనుమల్ల శంకర్, ఎం. డి. రియాజ్, కొండ్లెపు అశోక్, అబ్దుల్ ఖలీద్, పరస రాజు. అందరి సభ్యులసమక్షంలో ఎన్ను కోవడం జరిగింది.

## పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు.. పండాల రాజశేఖర్ గౌడ్



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈ రోజు ఉదయం ఎల్.బి.నగర్ టి.ఆర్.ఎస్ బి.ఆర్.ఎస్ పార్టి ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ లక్ష్మీప్రసన్న గౌడ్ పెళ్ళిరోజు సందర్భంగా హస్తినాపురం డివిజన్ టి.ఆర్.ఎస్ పార్టి సీనియర్ నాయకులు పండాల రాజశేఖర్ గౌడ్ శాలువా కప్పి వివాహశుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్.ఎస్ కుమార్ పల్లె క్రిష్ణ గౌడ్ బ్యాంక్ కాలని అధ్యక్షురాలు సరస్వతి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు



## ఫ్రెష్ లైవ్ ఫిష్ మార్కెట్ ప్రారంభించిన కార్పొరేటర్లు

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్03:హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాల వారిని అందుబాటులో ఉండేలా మౌలాలి ఏరియాలో ఫ్రెష్ లైవ్ ఫిష్ మార్కెట్లో ఏర్పాటు చేశారు.బన్సీలాల్ యాజమాన్యంలో లోయల్ అగ్రి ఫామ్ పేరుతో మౌలాలి కృష్ణా నగర్ స్ట్రీట్ నెంబర్4 లో ఏర్పాటు చేసిన ఈ మార్కెట్ను కార్పొరేటర్ ప్రభుదాస్,మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు టీ.మల్కయ్య,వి ఎస్ ఎన్ రెడ్డి,కానాల సీతారామిరెడ్డి,బొద్దుల సునీల్,కే రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫిష్ మార్కెట్ యజమాని బన్సీలాల్ మాట్లాడుతూ దేశంలోని పలు ప్రాంతాల నుంచి తెప్పించిన దేశీయ ఫిష్ని లైవ్గా హైదరాబాద్ ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ ఫిష్ మార్కెట్ ఆలోచన వచ్చిందని,ఫిష్ మార్కెట్ సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.




## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ :: దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో శనివారం నాడు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు యన్విటి బిసి పొలిటికల్ యువజన జేఏసీ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగుల జీవితంలో వెలుగులు నింపేందుకు మనమంతా చేయూతనందించాలని, విభిన్న ప్రతిభావంతులు ఏ రంగంలో ఉన్న వారినైనా ప్రోత్సహించాలని, అంగవైకల్యంలో ఎన్నో అవరోధాలను కష్టాలను ఎదుర్కొంటూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న వారికి చేయిత ఇవ్వాలని, వారి హక్కుల పరిరక్షణకై పోరాడుదాం అని, వారిని గౌరవం ఇవ్వాలని వారు అన్నారు..ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్ ,ఉమా మహేష్ ,భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్ ,కిషన్ లాల్, డాన్స్ మాస్టర్ క్రాంతి, రాక్ స్టార్ రమేష్ ,శేఖర్ ,లక్ష్మణ్, కరాటే మాస్టర్ శ్రీను ,వల మల్ల ఆంజనేయులు, రమేష్ ,డాన్స్ మాస్టర్ జగన్, అర్జున్ ,సేవ, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు..



## వికలాంగులు మానసికంగా దృఢంగా నిశ్చయంతో ఉండాలి

డిండి డిసెంబర్ 03 వార్త మిర్రర్ : ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని డిసెంబర్ 03 శనివారం నాడు మండల వనరుల కేంద్రం డిండి (గుండ్లపల్లి) నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పెంటావతి మాట్లాడుతూ వైకల్యం అనేది కేవలం శరీర అవయవాలకు మాత్రమే అని మానసికంగా దృడ సంకల్పముతో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.వికలాంగుడు అయిన స్టీఫెన్ హాకింగ్ తన లోపాలను జయించి ప్రపంచములో గొప్ప శాస్త్రవేత్త ఆయ్యాడు.అలాగే సుధా చంద్రనన్ భారత నాట్యములో, మరియప్పన్ హై జంప్ లో ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించారు అని అన్నారు. ఇలా చాలా మంది అంగవైల్యాన్ని లెక్క చేయకుండా వారి ఒక దృడ సంకల్పముతో లక్ష్యాన్ని చేరుకున్నారని తెలిపారు. మేము అవిటివాళ్లమనే భావనను వదిలివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విధ్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఅర్పిఅంబిక, ఏమార్పి సిబ్బంది సైదులు,సరిత తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నరేష్ నియామకం

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజక వర్గంలో స్థానిక ఐబి బంగ్లా కార్యలయం లో శనివారం నాడు సమాచార హక్కు ప్రచార్ సమితి (ఆర్టీఐ)-2005 రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎమ్.నరేష్ ని రాష్ట్రగౌరవ అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్తా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. వారి నియామక పత్రాన్ని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నియమాక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇచ్చినా బాధ్యతను వమ్ము కాకుండా చూస్తానని తెలిపారు.

## జనవరి 6న బెంగళూరులో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సాధన సభలను జయప్రదం చేయండి



చౌటుప్పల్ వార్త మిర్రర్ : ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జనవరి 6న బెంగళూరులో జాతీయ సమావేశాలు ఎమ్మార్పీఎస్ నిర్వహించినట్లు ఈ సమావేశాన్ని విజయవంతం చేయుటకై భువనగిరిలో 5వ తేదీన జిల్లా మహాసభ ఎమ్మార్పీఎస్ నిర్వహించినట్లు తెలియజేస్తున్నాము ఈ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ హాజరు అవుతున్నట్లు తెలియజేసినట్లు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ లింగస్వామి మాదిగ ప్రకటనలో తెలిపారు అలాగే ఎమ్మార్పీఎస్ రాజ్యాంగ హక్కుల పరివేక్షణ కోసం దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు అలాగే జనవరి 6న జరిగే జాతీయ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకాగారని విజ్ఞప్తి చేస్తున్నారు



## మల్కాజిగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : బోయిన్ పల్లి లోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తామని అన్నారు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి ఆహ్వాన పత్రికలు అందజేసిన ప్రజలు

శంభీపూర్, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : మేడ్చల్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు శనివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని కార్యాలయంలో కలిసి శుభకార్యాలు, సమావేశాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ సీటు సాధించిన చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన శివర్ల రాజు ను దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజు ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణ గౌడ్, తెరాస నాయకులు వాడిత్య బాలు,ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తంరెడ్డి, బోడ్డుపల్లి కృష్ణ,సిమర్ల శ్రీను యాదవ్ (కృష్ణ),తిరుమణి పాపయ్య,కాయితి బచ్చిరెడ్డి,గంటెల ఆంజనేయులు, శివర్ల పర్వతాలు,వీరమల్ల జగదీష్, కొన్రెడ్డి సోమలింగం,సందె శ్రీశైలం పాల్గొన్నారు.



# తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్

## దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

కొండ మల్లేపల్లి డిసెంబర్ 03 వార్త మిర్రర్ :: తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గుర్తు చేశారు.శనివారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా కొండమల్లెపల్లి మండలం జానిగాని తండాలో రూ.20లక్షల,గౌరికుంట తండాలో రూ.20లక్షల పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా తాండలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్ ది అని ఆయన అన్నారు.తమ తండాలను,తమ గూడలను తామే అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని ఆయన తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక



సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,ఎంపీపీ దూదిపాల రేఖ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రమావత్ దస్రు నాయక్,పసునూరి యుగేందర్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు నేనావత్ రాంబాబు,సర్పంచులు రమావత్ రమేష్,రమావత్ రాజేశ్వరిడిప్ల నాయక్,కొండమల్లెపల్లి టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి,వస్కుల కాశయ్య,రమావత్ లాలు నాయక్,ఏర్పుల గోవింద్ యాదవ్,రమావత్ తూలిసిరామ్,నేనావత్ భద్రు,బోడ్డుపల్లి కృష్ణ,రమావత్ కృష్ణ,రమావత్ శ్రీను నాయక్, రూప్ల నాయక్,శివ,కిషన్ నాయక్,శంకర్ నాయక్,రమావత్ బాలు,పాత్లవత్ శంకర్ నాయక్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరిక

## దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన 5 కుటుంబాలకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.టీఆర్ఎస్ లో చేరిన నాయకులను కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు.టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు,పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం,వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు,రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు.అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు.ప్రతి పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు.ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు.పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116/- రూపాయిలు మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యంగులు, వృద్ధులకు,బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.టిఆర్ఎస్ పార్టీలో చేరినవారిలో మఱ్రు శ్రీనివాసరావు,మెండె రాములు యాదవ్,జక్కుల వెంకటయ్య,సందె రామలింగం,మల్లిగారి రామలింగం ఉన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణ గౌడ్,తెరాస నాయకులు వాడిత్య బాలు,ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తంరెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,సిమర్ల శ్రీను యాదవ్ (కృష్ణ),తిరుమణి పాపయ్య,కాయితి బచ్చిరెడ్డి,గంటెల ఆంజనేయులు,శివర్ల పర్వతాలు,వీరమల్ల జగదీష్, కొన్రెడ్డి సోమలింగం,సందె శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు...

# అమరవీరుల జ్యోతి యాత్రను జయప్రదం చేయండి.కున్ రెడ్డి నాగిరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం తెలంగాణ రైతు సంఘం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం కామ్రేడ్ లింగయ్య గారి స్మారక భవన్ లో ఆల్ ఇండియా 35వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి కున్ రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ అఖిల భారత్ కిసాన్ సభ (ఏఐకెఎస్) 35వ మహాసభలు 2022 డిసెంబర్ 13,16 తేదీలలో కేరళ రాష్ట్రంలో త్రిసూర్ లు జరుగుతున్నాయి ఈ మహాసభలను పురస్కరించుకొని దేశంలోని రెండు ప్రాంతాల నుండి అమరవీరుల జ్యోతి యాత్రలో బయలుదేరుతున్నాయి. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పాలకుల అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు వివరించేందుకు ఈ యాత్రలు జరుగుతున్నావి మొదటియాత్ర వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్వగ్రామమైన కడివెండిలో ప్రారంభమవుతుంది మొదటి యాత్రకు ఏఐకెఎస్ సహాయ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ కేంద్ర కమిటీ సభ్యులు టి సాగర్ గారు నాయకత్వం వహిస్తున్నారు. ఈ యాత్ర కడవెండి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఒంటిగంటకు రామన్నపేటకు చేరుకుంటుంది అక్కడి నుండి మధ్యాహ్నం గుండ్రంపల్లికి 2:00 గంటలకు చేరుకుంటుంది మధ్యాహ్నం 3:30 కి నల్లగొండకు చేరుకొని నల్లగొండ గడియారం సెంటర్లో సభ జరుగు నిర్వహిస్తున్నారు.అక్కడి




నుండి మిర్యాలగూడ 5:30 కి చేరుకొని మిర్యాలగూడలో సభ జరుపుకొని ఆంధ్ర రాష్ట్రానికి బయలుదేరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మహిళ రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య,జిట్ట నాగేష్, సీఐటీయూ నాయకులు నారాబోయిన శ్రీను,మండల నాయకులు పెద్దులు,గూడేసా లక్ష్మీనారాయణ,జోగ్గు లక్ష్మయ్య, కొంటి యాదయ్య,షీలా రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

చౌటుప్పల్ వార్త మిర్రర్: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక భవిత కేంద్రం ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం చౌటుప్పల్ నందు కార్యక్రమాన్ని జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సమగ్ర శిక్ష సహిత విద్య కోఆర్డినేటర్ బి రాములు హాజరై దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి తెలంగాణ సమగ్ర శిక్ష ద్వారా అందజేయినటువంటి సదుపాయాలు అనగా ట్రాన్స్ పోర్ట్ ఎస్ కార్డ్ అలవెన్స్ లు ఫిజియోథెరపీ సేవలు ఉపకరణాలు శస్త్ర చికిత్సలు భవిత కేంద్రంలో అందించే సేవలు ఇంటి వద్ద విద్య గురించి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేయడం పిఎస్ రంగారెడ్డిగూడెం లో ఎస్ జి టి గా వీధిలో నిర్వహించినటువంటి కంటూ నరేష్ (పూర్తి అందత్వం) యుపిఎస్ బంగారుగడ్డ పాఠశాల నందు ఎస్ జి టి నిర్వహిస్తున్న వేణు దివ్యాంగ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగినది విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు మారుపాక భాస్కర్ డి.రామచందు ఫిజియోథెరపిస్ట్ జి.రమేష్ సిజిబి ఇంద్ర ఎల్.డి ఏ.జ్యోతి ఎంట్టీఎస్ కోఆర్డినేటర్ బి కిషోర్ విద్యార్థులు వాళ్ల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది







# సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త:సబ్-ఇన్ స్పెక్టర్ కృష్ణయ్య

తుర్కయాంజల్, వార్త మిర్రర్: ఆదిభట్ల పోలీస్ సర్కిల్ లోని తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలో చౌరస్తాలో ఆది బట్ల పోలీసు స్టేషన్ సబ్-ఇన్ స్పెక్టర్ కృష్ణయ్య అధ్వర్యంలో శనివారం నాడు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను ఆశచూపి కొందరు సైబర్ నేరగాళ్ళు లేనిపోని ఆశలు చూపి పెద్ద మొత్తంలో వసూలు చేయడంపై పలువురు యువకులకు జాగ్రత్తలు తెలిపుతూ తీసుకోవ్వాల్సిన జాగ్రత్తలు వివరించారు. అలాగె, సైబర్ నేరగాళ్ళు ఎలా మోసం చేస్తూన్నారో యువతకు ఎస్. ఐ. యువతకు వివరించారు. అలాగే ఎవ్వరైనా ఈ విషయంలో మోసపోతే పోలిస్ అధికారులను సంప్రదించి ఎలా న్యాయం పోందాలో ఈ సందర్బంగా యువతకు సూచించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్. ఐ. మహేశ్ గౌడ్ , పోలిస్ , ట్రాఫిక్ సిబ్బంది మరియు యువజన సంఘాలు , యువకులు పాల్గోన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

### 3% వారికి 10%రిజర్వేషన్లా?

### బీసీల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలి

### బిసి సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

భూపాలపల్లి : వార్త మిర్రర్ : ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి 103వ సవరణ చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి 10% రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి..బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచడానికి వచ్చిన ఇబ్బందులేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదని, ఆర్థికంగా వెనుకబడిన సమూహంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు చోటు లేకపోవడం కుల వివక్ష కాదా అని ఆయన ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల బెంచ్ 3-2 తేడాతో 10%రిజర్వేషన్లను ఆమోదించడం బాధాకరమన్నారు. కేవలం 3% ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 రిజర్వేషన్లు కల్పించటం రాజ్యాంగ వ్యతిరేకమని ,రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 1993లో తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. డా. బీఆర్ అంబేద్కర్ మొదటి రాజ్యాంగ సవరణలో వెనుకబడ్డ వర్గాలు అనేవి కొన్ని కులాల సముదాయం తప్ప మరేమీ కాదని చెప్పిన విషయాన్ని ప్రభుత్వాలు కోర్టులు మర్చిపోవడం బాధాకరమని, భారత రాజ్యాంగ పీఠిక సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆమోదించడమే లక్ష్యమని చెప్తుందని తెలిపారు. గతంలో మండల్ సిఫార్సులు అమలు చేయొద్దన్న వారు ఈ అగ్రవర్ణ రిజర్వేషన్ల కోసం ఏకంగా చట్టం చేయడం కుట్రగానే భావించాల్సి ఉన్నదని తెలిపారు. బీసీ ప్రధానిగా ఉండి కూడా కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం, బీసీ గణన చేపట్టకపోవడం, బీసీ రిజర్వేషన్లు పెంచకపోవడం దౌర్భాగ్యమన్నారు. బీసీల డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటంలో పార్టీలకతీతంగా బీసీలందరూ కలిసి రావాలని కోరారు.





## మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శంభీపూర్ రాజ

### ప్రోత్సాహంతో న్యూట్రిషనిస్ట్ గా ఉత్తీర్ణురాలైన లావణ్య

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 03 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం కు చెందిన పెంటయ్య కుమార్తె లావణ్య చదువుల్లో రానిస్తున్నప్పటికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతో గిఫ్ట్ ఏస్మైల్ లో భాగంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి వచ్చింది. స్పందించిన ఎమ్మెల్సీ గిఫ్ట్ఏస్మైల్ లో సదరు యువతిని బెంగళూరులో చదివించేందుకు రెండు సంవత్సరాల క్రితం పంపించారు. న్యూట్రిషనిస్ట్ గా ఉత్తీర్ణురాలైన లావణ్య శనివారం ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## జంగయ్య మృతి బాధాకరం

### జంగయ్య మృతి పార్టీకి తీరని లోటు

### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన నరమోని జంగయ్య మృతి బాధాకరం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం జంగయ్య మృత దేహానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జంగయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,సర్పంచ్ రేపని ఇద్దయ్య,అనుపటి లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,రేపని సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.



## బెల్లి వసంత వర్ధంతి సందర్భంగా అన్నదానం, పండ్ల పంపిణీ

చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ చిట్యాల మున్సిపాలిటీ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య సతీమణి బెల్లి వసంత గత ఏడాదిలో అనారోగ్యంతో మరణించారు. శనివారం బెల్లి వసంత వర్ధంతి సందర్భంగా వసంత కుటుంబ సభ్యులు నార్కట్ పల్లి ఆదరణ వృద్ధాశ్రమంలోని అనాథ వృద్ధులకు మరియు అక్షర మానసిక వికలాంగుల ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, వికలాంగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెల్లి విజయ్ కుమార్, ఆవుల ధనలక్ష్మి-సురేష్,బంధుమిత్రులు వంగూరి మహేందర్, నర్రా భిక్షంరెడ్డి తో కలిసి అన్నదానం మరియు పండ్ల పంపిణి చేశారు.




## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో భారత్ జూడో యాత్రకు మద్దతుగా విద్యార్థులతో సంతక సేకరణ

చౌటుప్పల్ వార్త మిర్రర్: శనివారం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ మంగ ప్రవీణ్ జిల్లా ఇంచార్జ్ రాహుల్ గౌడ్ పిలుపుమేరకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఇంటర్ కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు రచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేస్తున్న జూడో యాత్రకి మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు వారి హక్కుల గురించి తెలుసుకోవడమే కాకుండా ప్రభుత్వ చేస్తున్న మోసాలను తెలుసుకోవడం జరిగింది ఈ భారత్ జోల యాత్ర వల్ల దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎం ఎస్ యు ఐ నాయకులు ఎర్రగోని నవీన్ యాదవ్,ఎర్ర గౌతం,ఎర్ర దిలీప్,పున్న శివనేత,ఐతరాజు శ్రీకాంత్,ఎర్ర శ్రావణ్,ఎర్ర శ్రీధర్ కిట్టు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038